సీఎం కేసీఆర్‌తోనే బతుకమ్మకు ప్రపంచ ఖ్యాతి

• చీరల పంపిణీలో అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

అంబర్‌పేట ఏకే ఫంక్షన్ హాల్‌లో కార్పొరేటర్లతో కలిసి బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

బాయమ్మగల్లీలో డ్రైనేజీ పైప్‌లైన్ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

అంబర్‌పేట, అక్టోబర్ 4: బతుకమ్మ పండుగకు ప్రపంచ ఖ్యాతి తెచ్చింది సీఎం కేసీఆరే అని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. మన సంస్కృతి, సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు చాటి చెప్పే పండుగలను ప్రజలు గొప్పగా జరుపుకోవాలనేది ప్రభుత్వ ఉద్దేశం అని చెప్పారు. అంబర్‌పేట మెయిన్‌రోడ్డులోని ఏకే ఫంక్షన్‌హాల్‌లో కార్పొరేటర్లు దూసరి లావణ్యశ్రీనివాస్‌గౌడ్, బి.పద్మావెంకటరెడ్డి, కన్నె ఉమారమేశ్‌యాదవ్, మహాలక్ష్మీరామన్‌గౌడ్‌తో కలిసి ఎమ్మెల్యే వెంకటేశ్ మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు పండుగలను సంతోషంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి కేసీఆర్ మహిళలకు బతుకమ్మ చీరలను అందజేస్తున్నారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ పండుగను అధికారికంగా నిర్వహిస్తున్నదని తెలిపారు. బతుకమ్మ పండుగ దేశ, విదేశాల్లో నిర్వహించడంతో విశ్వవ్యాప్తం అయిందని, ఇది మనకు గర్వకారణం అన్నారు. అనంతరం మహిళలు బతుకమ్మ ఆడారు. కార్యక్రమంలో యూసీడీ ప్రాజెక్టు ఆఫీసర్ రజిత, అధికారులు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

బాయమ్మగల్లీలో రూ.32 లక్షలతో డ్రైనేజీ పైప్‌లైన్ పనులు ప్రారంభం

నల్లకుంట డివిజన్ బాయమ్మగల్లీ బ్రాహ్మణ హాస్టల్ లేన్‌లో రూ.32 లక్షలతో ఏర్పాటు చేయనున్న నూతన డ్రైనేజీ పైప్‌లైన్ పనులను ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ కార్పొరేటర్ వై.అమృతతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో కలిసి అక్కడి ప్రాంతాల్లో పర్యటించి ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బస్తీలో చెట్టుకొమ్మలు బాగా పెరిగిపోయి వీధుల్లో అసౌకర్యం కలుగుతుందని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. సానుకూలంగా స్పందించిన ఆయన అధికారులను సమస్యను పరిష్కరించాల్సిందిగా ఆదేశించారు. వెంటనే చెట్టుకొమ్మలను తొలగింపజేశారు. కార్యక్రమంలో అధికారులతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏకతాటిపైకి బీఆర్ఎస్ నేతలు

• పార్టీ అసంతృప్త నాయకులతో మంత్రి తలసాని చర్చలు

మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను కలిసిన అంబర్‌పేట నియోజకవర్గ బీఆర్ఎస్ నేతలు

అంబర్‌పేట, అక్టోబర్ 4 : బీఆర్ఎస్ అంబర్‌పేట నియోజకవర్గ నేతలు ఒక్కతాటిపైకి వచ్చారు. అసంతృప్త నాయకులతో మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ బుధవారం ఆదర్శనగర్‌లోని ఆయన కార్యాలయంలో మాట్లాడారు. వారి సమస్యలను తెలుసుకున్నారు. వారం రోజుల్లో మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని చెప్పారు. సీఎం కేసీఆర్ నియోజకవర్గ అభ్యర్థిని ప్రకటించారని, ఆయన గెలుపునకు కలిసికట్టుగా కృషి చేయాలని మంత్రి అసంతృప్త నాయకులను నచ్చజెప్పారు. మంత్రితో సమావేశమైన వారిలో గోల్నాక కార్పొరేటర్ దూసరి లావణ్య, మాజీ కార్పొరేటర్లు గరిగంటి శ్రీదేవి, పులి జగన్, కె.పద్మావతి, ఎక్కాల చైతన్య, సీనియర్ నాయకులు ఎడ్ల సుధాకర్‌రెడ్డి, రమేశ్, కె.దుర్గాప్రసాద్‌రెడ్డి, ఎక్కాల కన్నా, ఓంప్రకాశ్‌యాదవ్, దూసరి శ్రీనివాస్‌గౌడ్, మురళీకృష్ణ, నగేశ్‌గౌడ్, కృష్ణాగౌడ్, విజిత, శిరీషాయాదవ్ తదితరులు ఉన్నారు.

6న బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం

కాచిగూడ,అక్టోబర్ 4: రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి సీఎం కేసీఆర్ ధృడ సంకల్పంతో ఉన్నట్లు బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గడ్డం శ్రీనివాస్‌యాదవ్ తెలిపారు. బుధవారం బర్కత్‌పురలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఈ నెల 6న పదివేల మంది బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణలో సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమంపై యావత్ ప్రజలు నీరాజనం పలుకుతున్నారని అన్నారు. సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వ హయంలో చూడని అభివృద్ధి, స్వచ్ఛమైన పాలన కోసం సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నట్లు చెప్పారు. 6న జరిగే ఆత్మీయ సమ్మేళనంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కళాకారులు, విద్యార్థులు, పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

విద్యార్థులు వ్యసనాలకు బానిస కావొద్దు

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎన్ఏబీ సీఐ శ్రీనివాస్, ఎస్ఐ సుభాశ్

కాచిగూడ,అక్టోబర్ 4: విద్యార్థులు వ్యసనాలకు బానిస కావొద్దని ఎన్ఏబీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ సూచించారు. కాచిగూడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం విద్యార్థులకు చెడు వ్యసనాలపై అవగాహన కల్పించారు. ఎన్ఏబీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, కాచిగూడ ఎస్సై సుభాశ్ ముఖ్య అతిథులు హాజరై మాట్లాడుతూ డ్రగ్స్ మాఫియాపై విద్యార్థులు ఉక్కుపాదం మోపాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్‌ను అరికట్టేందుకు విద్యార్థులంతా సహకరించాలన్నారు. డ్రగ్స్ మహమ్మారిని తరమికొట్టడానికి యువత బాధ్యత వహించాలని వారు సూచించారు. కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ స్వర్ణలత, సీనియర్ లెక్చరర్ ప్రసాద్‌రావు, రామ్మోహన్, రాధిక, డాక్టర్ లక్ష్మయ్య ముదిరాజ్, ఏఎస్సైలు వెంకటేశ్వర్‌రావు, మోతీలాల్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆడపిల్లల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి

మాట్లాడుతున్న భజరంగ్ సేన అధ్యక్షుడు ఎన్ఆర్.లక్ష్మణ్‌రావు, తదితరులు

కాచిగూడ,అక్టోబర్ 4: లవ్ జిహాద్ పేరుతో హిందూ అమ్మాయిలను పెళ్లి చేసుకుంటామని కొందరు మోసగిస్తున్నారని భజరంగ్ సేన వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్ఆర్.లక్ష్మణ్‌రావు అన్నారు. బుధవారం కాచిగూడ భజరంగ్ సేన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 26న తెలంగాణ వ్యాప్తంగా హిందూ అమ్మాయిలను రిజిస్టర్ మ్యారేజ్ చేసుకుంటున్నట్లు సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం జరిందని, అందుకు ఆడపిల్లల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎవరైనా లవ్ జిహాద్ పేరుతో బెదిరింపులకు పాల్పడితే ఆడపిల్లలకు భజరంగ్ సేన ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ అజయ్, కేవీ జగదీశ్‌గౌడ్, రఘు, ఎస్‌కే శర్మ, స్రవంతి, తివారీ పాల్గొన్నారు.

విద్యార్థులు తప్పనిసరిగా కరాటే నేర్చుకోవాలి

విద్యార్థులకు కరాటే సర్టిఫికెట్లను ప్రదానం చేసిన మహిళా రక్షణ విభాగం ఎస్పీ పద్మజ, అకాడమీ డైరెక్టర్ జీఎస్ గోపాల్‌రెడ్డి

కాచిగూడ,అక్టోబర్ 4: కరాటే నేర్చుకోవడానికి విద్యార్థులు ముందుకు రావాలని తెలంగాణ మహిళారక్షణ విభాగం ఎస్పీ పీవీ పద్మజ అన్నారు. జీవీఆర్ కరాటే అకడమీ ఆధ్వర్యంలో బుధవారం బర్కత్‌పురలోని రెడ్డి మహిళా కళాశాలలో ఆత్మరక్షణ శిక్షణ తరగతులను నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ పీవీ పద్మజ మాట్లాడుతూ విద్యార్థులు ఆత్మరక్షణకు విద్యార్థులు కరాటే తప్పనిసరిగా నేర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో రెడ్డి మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అచ్యుతాదేవి, సీఐ సత్యనారాయణ, కరాటే అకాడమీ డైరెక్టర్ జీఎస్ గోపాల్‌రెడ్డి, ఎస్సై శిరీషా, ఝాన్సీలక్ష్మి, డాక్టర్ బిందు సెల్ఫ్ డిఫెన్స్ అసిస్టెంట్ డైరెక్టర్ అమృతరెడ్డి, గణ సంతోషిని పాల్గొన్నారు.

ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్‌కు శుభాకాంక్షలు

ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంకటయ్యకు శుభాకాంక్షలు తెలుపుతున్న అధ్యక్షుడు దానకర్ణాచారి, తదితరులు

కాచిగూడ, అక్టోబర్ 4: కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు పార్టీలో తగిన గుర్తింపు ఉంటుందని తెలంగాణ ఓబీసీ ఎంప్లాయీస్ ఫెడరేషన్ అధ్యక్షుడు వి.దానకర్ణాచారి అన్నారు. రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన బక్కి వెంకటయ్యను బుధవారం వి.దానకర్ణాచారి మార్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట డాక్టర్ సుమన్, రోషన్‌బాబు ఉన్నారు.

రేలంగి నరసింహారావుకు సత్కారం

ప్రముఖ దర్శకుడు రేలంగి నరసింహారావును సత్కరించిన ఎమ్మెల్సీ మధుసూదనాచారి, తదితరులు

ముషీరాబాద్, అక్టోబర్ 4: చంద్రతేజాలయ మ్యూజిక్ అకాడమీ, శాంతా-వసంత ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో ప్రముఖ నటుడు అక్కినేని నాగేశ్వరరావు శతజయంతి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన సినీ సంగీత విభావరి పలువురిని విశేషంగా అలరించింది. అక్కినేని నాగేశ్వరరావు నటించిన పలు చిత్రాల్లోని మధుర గీతాలను పలువురు గాయనీ, గాయకులు ఆలపించి శ్రోతలను రంజింపజేశారు. ఎమ్మెల్సీ ఎస్.మధుసూదనాచారి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రముఖ దర్శకుడు రేలంగి నరసింహారావును ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో లంకా లక్ష్మీనారాయణ, మహమ్మద్ రఫీ, ఎం.రమణాచారి, చంద్రతేజ తదితరులు పాల్గొన్నారు.

బీహార్ తరహాలో కులగణన చేపట్టాలి

మాట్లాడుతున్న బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం

కాచిగూడ,అక్టోబర్ 4: బీసీ యువకుల కోసం బీహార్ తరహాలో కులగణన చేపట్టాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం కాచిగూడలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ బీసీల మనోభవాలను గ్రహించి సీఎం కేసీఆర్ మరోసారి అసెంబ్లీలో కులగణన చేసి నిజాయితీని నిరుపించుకున్నారని పేర్కొన్నారు. అదే తరహాలో బీహార్‌లో కులగణన చేపట్టారని, కేంద్ర ప్రభుత్వం కులగణన చేపట్టడం ద్వారా ఆయా కులాల ఆర్థిక, సామాజిక పరిస్థితులు స్పష్టంగా తెలుస్తాయన్నారు. కులగణన విషయంలో కేంద్రం ప్రభుత్వం మొద్దు నిద్ర ప్రదర్శిస్తుందని, ఇప్పటికైనా కులగణన చేయాలన్నారు. కార్యక్రమంలో సురేశ్, కిరణ్, పండరినాథ్, జయరాజ్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

బీసీల పక్షపాతి సీఎం కేసీఆర్

కంటోన్మెంట్, అక్టోబర్ 4: రాష్ట్రంలో అన్ని సంక్షేమ పథకాల్లో బీసీలకు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని, బీసీల పక్షపాతి సీఎం కేసీఆర్ అని సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్యనందిత అన్నారు. ఈ మేరకు పలువురు బీసీబంధు లబ్ధిదారులు బుధవారం కార్ఖానాలోని క్యాంపు కార్యాలయంలో లాస్యనందితను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులంతా లాస్యనందితకు స్వీట్లు ఇచ్చి, ధన్యవాదాలు తెలిపారు.